క్లుప్తంగా

వామపక్షాల ప్రచారయాత్ర



భీమవరంలో ప్రచారయాత్రలో సీపీఐ, సీపీఎం నాయకులు

సాక్షి, భీమవరం: కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా భీమవరంలో సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార యాత్ర బుధవారం ఆరో రోజుకు చేరుకుంది. పట్టణంలోని 6వ వార్డులో ప్రారంభమైన ప్రచారయాత్రలో సీపీఐ నాయకుడు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ కేంద్రంలో రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన బీజేపీ నిరుద్యోగ్యసమస్యను పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో ఆకలి రాము, ఎం వైకుంఠరావు, పాలా త్రిమూర్తులు, సీహెచ్ వెంకటేశ్వరరావు, డి.నాగు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



ఆసుపత్రి సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: భీమవరంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆసుపత్రుల వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి సీహెచ్ సూర్య ప్రకాశరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భీమవరం పట్టణం, చినఅమిరంలోని హాస్పిటల్స్ సిబ్బంది, ప్రజలకు అగ్ని ప్రమాదాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



చినరంగనిపాలెంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: పట్టణంలోని చినరంగనిపాలెం సెంటర్‌లో బుధవారం భద్రయ్య సేవాసమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మజ్జిగ చలివేంద్రం తప్పనిసరై బయటకు వచ్చిన వారికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు చెల్లబోయిన భద్రయ్య, సుబ్బారావు, వీరవల్లి ఉమామహేశ్వరరావు, వాసర్ల ప్రభాకర్, గూడూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకుల హత్యకు నిరసనగా ప్రదర్శన



భీమవరంలో దళిత ఐక్యవేదిక, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేస్తున్నదృశ్యం

సాక్షి, భీమవరం: కాకినాడ జిల్లా గొల్లపాలెంలో దళిత యువకుల హత్యను నిరసిస్తూ బుధవారం భీమవరంలో దళిత ఐక్యవేదిక, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక డీఎస్పీకార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజ్‌గోపాల్ మాట్లాడుతూ ఇద్దరు దళిత యువకులను హత్యచేయడం దారుణమన్నారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కె క్రాంతిబాబు, పాలపర్తి జోనా, జక్కంశెట్టి సత్యనారాయణ, కాటం స్టాన్లీరాజు, మరపట్ల మునియ్య, బి.జార్జ్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీలకు అనుమతి తప్పనిసరి

పాలకోడేరు: గ్రామాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుకు స్థానిక సంస్థల అనుమతి తీసుకోవాలని భీమవరం రూరల్ సీఐ సీహెచ్ నాగప్రసాద్ అన్నారు. ఇటీవల తూర్పువిప్పర్రులో అంబేడ్కర్ ఫ్లెక్సీ చించివేత ఘటన నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు ఐక్యంగా ఉండాలని కోరారు. పెన్నాడ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ నాగప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుకు గ్రామ పంచాయతీల నుంచి అనుమతి తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ హుస్సేన్, ఆర్ఐ నాగభూషణరావు, ఎస్సై నాళం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సంక్షేమం, అభివృద్ధి

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



పెదపుల్లేరులో రోడ్డును ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, ఎంపీపీ తదితరులు

ఉండి: నియోజకవర్గంలో సంక్షేమం, గ్రామాభివృద్ధి శరవేగంగా నిర్వహిస్తున్నట్టు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. మండల పరిషత్ నిధులు రూ.12 లక్షలతో ఉండి మండలం పెదపుల్లేరులో నిర్మించిన పాతకాలనీ గ్రావెల్ రోడ్డును బుధవారం పీవీఎల్, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణ రాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో గ్రామాల్లో సీసీ రోడ్లు, పక్కా డ్రెయిన్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణంతో పెద్దెత్తున అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. జగనన్న లేఅవుట్లలో నిర్మించిన ఇళ్లను కలుపుతూ కొత్త రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. గత పాలకులు శంకుస్థాపనలు చేశారే తప్ప నిర్మాణాలు పూర్తిచేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరణం పార్వతీ,రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, రణస్తుల మహంకాళి, ఎంపీటీసీ రాయి రావులమ్మ, కలిదిండి నర్సింహబాబు, కలిదిండి సీతారామరాజు, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గుల్ల అప్పన్న, పప్పుల రాంప్రసాద్, ఆర్‌బీకే చైర్మన్ యడ్ల సత్యనారాయణ, హరివర్మ, ధనుంజయ, వెంకటాచార్యులు, శేషాద్రి శ్రీను,పాటూరి దొరబాబు,వార్డు సభ్యులు కమ్మిల గణేష్‌వర్మ, పెద్దింటి చిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో వైద్యం

ఆకివీడు: పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆకివీడు మండలం చిన కాపవరం గ్రామంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను) నివాసం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పీవీఎల్ బుధవారం ప్రారంభించారు. జెడ్పీటీసీ తల్లి పేరున వేగేశ్న సరోజని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని స్టార్ ఆఫ్ హోప్ ఆసుపత్రి వైద్యులు నిర్వహించారు. శిబిరంలో వెల్లూరు, పిఠాపురం, ఆకివీడు వైద్యులు 320 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారని ట్రస్టు చైర్మన్ యండగండి శ్రీను తెలిపారు. తమ ట్రస్టు ద్వారా వైద్య శిబిరాలు, విద్యార్థులకు పుస్తకాలు, ఆర్థిక సాయం అందిస్తున్నట్టు చెప్పారు. అనంతరం రోగులకు పండ్లను పీవీఎల్ పంపిణీ చేశారు.



చినకాపవరంలో వైద్యశిబిరం ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ప్రతి ఇంటికీ కుళాయి నీరు

ఉండి: ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందించేందుకు జలజీవన్ మిషన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అమలుజేస్తున్నామని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ చెప్పారు. ఆకివీడు మండలం గుమ్ములూరులో జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే పైప్‌లైన్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. శివారు ప్రాంతాలకు కూడా కుళాయి కనెక్షన్ ఇస్తారని చెప్పారు. కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ వానపల్లి బాబూరావు, జెడ్పీటీసీ యండగండి శ్రీను, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, పుప్పాల పండు, సర్పంచ్ కోట అనంతలక్ష్మి, చిక్కాల చిన్నా, నంద్యాల సీతారామయ్య, పులగం రంగారావు, గరికపాటి వెంకటేశ్వరరావు, అన్నెం కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పార్వతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్మార్ట్‌ఫోన్ వినియోగంపై శిక్షణ

సాక్షి, భీమవరం: మారుతున్న కాలానికి అనుగుణంగా వృద్ధులకు స్మార్ట్‌ఫోన్ ఉపయోగించడం తప్పనిసరిగా మారిందని ఇటువంటి తరుణంలో హెల్ప్‌ఏజ్ ఇండియా సహకారంతో వృద్ధులకు డిజిటల్ సేఫ్టీ ట్రెనింగ్ ఫర్ ఎల్డెర్స్ అనే అంశంపై శిక్షణ ఇవ్వడం ఎంతో ప్రయోజనకరమని సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఫర్ బెటర్ సొసైటీ భీమవరం ఫోరమ్ అధ్యక్షుడు నల్లం వెంకటకృష్ణనాగేశ్వరరావు అన్నారు. స్థానిక శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సేవాసమితి కల్యాణ మండపంలో బుధవారం ఏర్పాటుచేసిన డిజిటల్ సేఫ్టీ ట్రెనింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం మాస్టర్ ట్రెనర్ మణిదీప్ స్మార్ట్ ఫోన్ ద్వారా డిజిటల్ పేమెంట్స్, ఆన్‌లైన్ మనీ ట్రాన్స్‌ఫర్, రైలు టికెట్ బుకింగ్, బ్యాంక్ లావాదేవిల వంటి అంశాలపై వృద్ధులకు శిక్షణ ఇచ్చారు. హెల్ప్ ఏజ్ ఇండియా కోఆర్డినేటర్ పుష్పాంజలి, ఫోరమ్ ప్రధానకార్యదర్శి బోనం పాండురంగారావు, తాళ్లపూడి గాంధీ, భాస్కర పెద్దిరాజు, నార్కెడిమిల్లి సుందరరావు, కర్రి సోమేశ్వరరావు, యర్రంశెట్టి హరనాథ్‌బాబు, కట్రెడ్డి సత్యనారాయణ, రంగరాజు, చినమిల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి జోగి రమేష్ పర్యటన



కుప్పనపూడి శివారు తాళ్లకోడులోని జగనన్న లేఅవుట్

రోడ్లకు శంకుస్థాపనలు, సచివాలయ భవనం ప్రారంభోత్సవం

ఆకివీడు: మండలంలోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ గురువారం పర్యటించనున్నారు. పలు రోడ్లకు శంకుస్థాపన, సచివాలయ భవనాన్ని ప్రారంభించనున్నారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు కృషితో రొయ్య రైతుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఇందుకూరి మోహనరావు చొరవతో కేంద్ర రహదారుల నిధులు (సీఆర్ఎఫ్) మంజూరయ్యాయి. ఈ నిధులు రూ.25 కోట్లతో భీమవరం – కొల్లేరు రహదారిలో పాములపర్రు – పెదకాపవరం – గంటలరాయుడుపేట వంతెన వరకు ఆరున్నర కిలో మీటర్ల రహదారి, 2,900 మీటర్ల రిటర్నింగ్ వాల్ నిర్మించనున్నారు. కలవపూడి – గణపవరం (కేజీ రహదారి) రహదారిలో చినకాపవరం నుంచి క్రొవ్విడి వరకు మూడు కిలో మీటర్లు, ఏలూరుపాడు వంతెన వద్ద నుంచి చెరుకుమిల్లి శివారు వరకు 3.8 కిలో మీటర్ల రహదారి, 1,900 మీటర్ల రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి మంత్రి రమేష్ శంకుస్థాపన చేయనున్నారు. కోళ్లపర్రు గ్రామంలో నిర్మించిన సచివాలయం భవనాన్ని ప్రారంభించనున్నారు. తొలుత కుప్పనపూడిలో తాళ్లకోడులో 74 ఎకరాల జగనన్న కాలనీని మంత్రి సందర్శించనున్నారు.



శంకుస్థాపన చేయనున్న పాములపర్రు - గంటలరాయుడుపేట రహదారి



కోళ్లపర్రులో నిర్మించిన సచివాలయ భవనం

దళితుల భూముల్లో మట్టి తవ్వకాలు నిలుపుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజగోపాల్

సాక్షి, భీమవరం: యలమంచిలి మండలం చించినాడలో దళితులకు చెందిన లంక భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయకపోతే దళిత, ప్రజాసంఘాలు ఐక్యంగా ఛలో లంక భూముల్లోకి పిలుపినిస్తామని మాజీ ఎమ్మెల్యే, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు దిగుపాటి రాజగోపాల్ హెచ్చరించారు. బుధవారం భీమవరంలో లంకభూముల్లో అక్రమ తవ్వకాలను ఆపాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత పేద కుటుంబాలకు చెందిన లంకభూములను అధికారులు అక్రమ తవ్వకాలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెక్కంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్‌కుమార్, ఏపీ బహుజన జెఎసి రాష్ట్ర ఫౌండర్ తాళ్లూరి మధు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్వీ గోపాలన్, కెవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి

ఆకివీడు: కొనుగోలు కేంద్రాల్ని తెరచి, ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలని తహసీల్దార్ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం ఆయన టెక్నికల్ అసిస్టెంట్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ధాన్యం పట్టుబడికి సంచులు ఆర్బీకేల వద్ద సిద్ధం చేసినట్టు తహసీల్దార్ తెలిపారు. ఆర్బీకే ఇన్‌చార్జీలు, రూరల్ బ్యాంక్ త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, బ్యాంక్ కార్యదర్శి జీవీ సూర్యనారాయణమూర్తి (బాబు), ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీకర్, ఏఓ ప్రియాంక పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే మహిళల అభ్యున్నతి

- కుముదవల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం
- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు



కుముదవల్లిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: మహిళల అభ్యున్నతికి పాటుపడేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కుముదవల్లి గ్రామంలో బుధవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలుతీరు, సమస్యలపై ఆరా తీశారు. బీవీరాజు కాలనీ తదితర కొన్నిప్రాంతాల్లో మంచినీరు, డ్రెయినేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు చెప్పడంతో గ్రామానికి జలజీవన్ నిధులు రూ.80 లక్షలతో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వనున్నట్టు పీవీఎల్ చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికీ రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకు లబ్ధి చేకూరందని, ఇల్లు లేనివారికి సొంత గూడు కల్పించామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోని జరిగిన అభివృద్ధిని చూసి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు మాట్లాడుతూ లబ్ధి పొందామని ప్రతి కుటుంబం సంతోషం వ్యక్తం చేస్తోందని చెప్పారు. పీవీఎల్ నరసింహరాజుని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం జగన్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలో చేయని అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్సార్‌సీపీ హయాంలో జరగటం గర్వించదగ్గ విషయమన్నారు.

డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

కుముదవల్లి బీవీరాజు కాలనీలో మండల పరిషత్ నిధులు రూ.8 లక్షలతో చేపట్టే డ్రెయినేజీ నిర్మాణానికి పీవీఎల్ శంకుస్థాపన చేశారు. గ్రామంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా డ్రెయినేజీ నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటిరాజు, సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు, భూపతి రాజు రవికుమార్ రాజు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు, చేకూరి నరేంద్ర రాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, పెన్మత్స శ్రీనివాసరాజు, అంగరాజు సత్తిబాబు, ఉప సర్పంచ్ వడ్లమూడి బాబ్జి, తంగెళ్ల నరసింహస్వామి, తొమ్మిదేళ్ల సుబ్రమణ్యం, మంచిన నరేష్, పిట్ల శ్రీనివాస్, బడుగు సత్యానందం, బొడ్డు యేసు రత్నం, ఆకుల దానయ్య, వాసా సుబ్రహ్మణ్యం, దెందుకూరి వెంకటరాజు, శివకోడు హనుమంతరావు, గరగపర్రు అబ్బులు, సర్పంచులు ఇంజిటీ మరియమ్మ, చింతపల్లి వెంకటనారాయణ, బొక్కా రాంబాబు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీతులసి, ఎంపీటీసీలు తోట ఆలీస్ మేరి, కె.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాకపోకల్ని అడ్డుకున్నారని వాగ్వివాదం



గంగిరెడ్ల ప్రాంతంలో రాకపోకల సమస్యపై చర్చిస్తున్న ఆర్డీఓ రాజు

ఆకివీడు: మండలంలోని కుప్పనపూడి శివారు తాళ్లకోడులోని గంగిరెడ్ల నివాస ప్రాంతంలో ట్రాక్టర్లు వెళ్లడం వల్ల వంతెన పాడైపోతోందని ఆ ప్రాంత రైతు కనుమూరి వెంకట సూర్యనారాయణరాజు అడ్డుకున్నారని రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. దీనిపై రైతులు ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. ఆయన ఘటనా స్థలానికి వచ్చి ఇరువర్గాల వాదనలు విన్నారు. వంతెన సామర్థ్యాన్ని పరీక్షించాలని ఆదేశాలిచ్చామన్నారు. వంతెన సామర్థ్యం బట్టి రాకపోకలు నడపాలని, వంతెనపై వెళ్లకూడదనడం సరికాదని సూచించారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్



జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

వీరవాసరం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను మండల వ్యాప్తంగా బుధవారం అత్యంత వేడుకగా ఆయా గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అంతా బాసటగా నిలవాలని కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు గ్రామగ్రామాన ప్రజలంతా మద్దతు ప్రకటించడం అభినందనీయమన్నారు. వీరవాసరంతో పాటు రాయకుదురు, మడుగు పోలవరం, నేలపోగుల, తోలేరు, అండలూరు, నవుడూరు, బలుసుగొయ్యలపాలెం, పంజా వేమవరం, చింతలకోటి గరువు, వీరవల్లి వారి పాలెం, తోకలపూడి, వడ్డిగూడెం, మత్స్యపురి, మత్స్యపురిపాలెం, తోకలపూడి, నందమూరి గరువు ,పెరికిపాలెం, బొబ్బనపల్లి, మెంటేపూడి తదితర గ్రామాల్లో కార్యక్రమాలను గ్రామ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ సీపీ నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, , గడ్డం భారతి ,చికెలే మంగతాయారు, పంజా ప్రసాదు , పోలిశెట్టి సత్యనారాయణ, పి.శివన్నారాయణ, నేతలు జ్ఞాన సుందరరాజు, గడ్డం భాస్కరరావు, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, నూకల కనకారావు పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

భీమవరం (ప్రకాశంచౌక్): హౌసింగ్ బోర్డు కాలనీ లోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ 12వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం కటారి సుబ్బరాజు- సుబ్బలక్ష్మి దంపతులతో ధ్వజారోహణం, చక్రస్నానం జరిపారు. రాత్రి గాదిరాజు శ్రీహరిరాజు- లావణ్య దంపతులతో పుష్పోత్సవం, ఊంజల్ సేవ జరిపించారు. కె.వెంకటరాజు, కె.బాలవెంకతరత్నం పాల్గొన్నారు.

లయన్స్ సేవలు అభినందనీయం



తహసీల్దార్ కృష్ణారావుకి కంప్యూటర్ అందజేస్తున్న ప్రతినిధులు



మహిళలకు కుట్టు మెషీన్లు, గ్రైండర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కాళ్ల: లయన్స్ క్లబ్స్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని కాళ్ల తహసీల్దార్ టీఏ కృష్ణారావు అన్నారు. ఏలూరుపాడు లయన్స్ క్లబ్ సమావేశం బుధవారం అధ్యక్షుడు మంతెన రవివర్మ నివాసం వద్ద నిర్వహించారు. మంతెన సూర్యనారాయణరాజు, సుభద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్, క్లబ్ తరపున కాళ్ల తహసీల్దార్ కార్యాలయానికి రూ.70 వేలు విలువైన కంప్యూటర్, ప్రింటర్‌ని తహసీల్దార్ కృష్ణారావుకి అందజేశారు. దాట్ల శ్రీనివాసరాజు, కనగర్ల గణేష్‌కు లయన్స్ సభ్యత్వం అందించారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఏలూరులో నిర్వహించే జిల్లా సమావేశానికి సభ్యులంతా హాజరవ్వాలని లయన్స్ గవర్నర్ వీకే పంకజాక్షన్ కోరారు. గీత పంకజాక్షన్, లయన్స్ డీసీఎస్ ఎం.శ్రీహరి, డీజీఎంఏ పాపారావునాయుడు, ఆర్‌సీ సూర్యనారాయణ రాజు, మాజీ సర్పంచ్ మంతెన అంజనేయరాజు, కటారి లక్ష్మీపతి రాజు, వీఆర్వో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలను ఆదుకోవాలి

ఉండి: నిరుపేదలను ఆదుకోవడం కనీస ధర్మమని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ వీకే పంకజాక్షం అన్నారు. బుధవారం ఉండి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 20మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఉండి భవిత కేంద్రంలో విద్యార్థులకు చిత్రలేఖనం మెటీరియల్, పడవలవానిపేట పాఠశాల విద్యార్థులకు కంచాలు, గ్లాసులు అందజేశారు. రాష్ట్ర జూనియర్ కబడ్డీ క్రీడాకారిణి శిరీషకు రూ.5 వేల సాయం అందించారు. రీజినల్ చైర్మన్ రుద్ర రాజు వెంకట సూర్యనారాయణరాజు, జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీహరి, గీతాపంకజాక్షం, ఉండి క్లబ్ ప్రతినిధులు కలిదిండి సీతారామరాజు, కన్నెగంటి రూత్‌కళ, కూనపరాజు రామరాజు, రుద్రరాజు నర సరాజు, సత్తి బ్రహ్మారెడ్డి, గాదిరాజు రంగరాజు, కాగిత మహంకాళి, పాలతీర్థపు నర్సింగరావు, బొండాడ కేశవరావు, ముదునూరి శివ రామరాజు, వేగేశ్న అనంతలక్ష్మి పాల్గొన్నారు.

సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

భీమవరం (ప్రకాశంచౌక్): లయన్స్ క్లబ్ అంటేనే సేవ చేయడమని జిల్లా గవర్నర్ డాక్టర్ వీకే పంకజాక్షన్ అన్నారు. భీమవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమంలో పంకజాక్షన్ పాల్గొన్నారు. తొలుత మావుళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎడ్వర్డ్ ట్యాంక్ వద్ద మొక్కలను నాటారు. ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో జరిగిన సభలో విద్యార్థులకు సైకిల్స్, పేద మహిళలకు కుట్టు మెషీన్లు, గ్రైండర్లు, రిక్షా కార్మికులకు వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నందమూరి రాజేష్, కార్యదర్శి నరహరిశెట్టి కృష్ణ, కోశాధికారి బోండా రాంబాబు, వబిలిశెట్టి కనకరాజు, వేగిరాజు విశ్వనాథరాజు, అల్లు వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ పరిశీలన

భీమవరం (ప్రకాశంచౌక్): ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సమరం బుధవారం భీమవరం రాయలంలోని నూతనంగా ఏర్పాటు చేస్తున్న పశ్చిమగోదావరి జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకును బుధవారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో అతి తక్కు వ సమయంలోనే అతిపెద్ద రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని సందర్శించారు. రెడ్ క్రాస్ పశ్చిమగోదావరి జిల్లా చైర్మన్ ఎస్.శివరామభద్రరాజుపాల్గొన్నారు

ఇరువర్గాలపై కేసులు

పాలకోడేరు: గొరగనమూడి గ్రామంలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనలో భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు రెండు కేసులు నమోదు చేసినట్టు ఎస్సై నాళం శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. పాత గొడవలను పురస్కరించుకుని గొరగనమూడి చెందిన డి.కుమారి, మరో ఏడుగురు తనపై ఇటుకలతో దాడి చేసి గాయపరచారంటూ ఇదే గ్రామానికి చెందిన బి.దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఇదే ఘటనలో బి.దుర్గ, పోలేరమ్మలు తనను కొట్టి గాయపరిచారంటూ డి.కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.